# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

శనివారం, హైదరాబాద్ 19.07.2025 | 24 క్యారెట్లు 9,938.00 | కిలో వెండి 1,23,900 | 31 °C | సంపుటి:3 | సంచిక:201

www.vishalabharati.com




## మీకోసమే నాకబంధి.. ప్రజల సహకారం అవసరం

### రాచకొడ సీపి సుధీర్ బాబు

**నేరెడ్మెట్, విశాలభారతి:** అక్రమంగా మారణాయుధాలు, నిషేధిత వస్తువులను, వాహనాలతోపాటు ప్రజల శాంతి భద్రతలకోసం నాక బంధి లాంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని, దానికి ప్రజల సహకారం ఎంతైనా అవసరమని రాచకొండ కమీషనర్ సుధీర్ బాబు అన్నారు. శుక్రవారం రాచకొండ కమీషనరేట్ పరిధిలోని 42 ప్రాంతాల్లో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలుగలకుండా నాకబంధి నిర్వహించి, డాక్యూమెంట్స్ సరిగ్గాలని వాహనాలను, ట్రాఫిక్ ఛలానాలు కట్టని బండ్లను, డ్రైవింగ్ లైసెన్స్ లేనివారిని, నెంబర్ ప్లేట్స్ లేకుండా తిరిగేవారిని, అనుమానం ఉన్న వ్యక్తులను ఫింగర్ ప్రింట్స్ చెకింగ్ లు నిర్వహించారు. భద్రతలకు సంబంధించి అవసరమయితే రానున్న రోజుల్లో చెకింగ్లు మరింత కట్టుదిట్టంగా చేస్తామన్నారు.



# కేసీఆర్ రాసి పెట్టుకో.. 2034 వరకు నేనే సీఎం: రేవంత్ రెడ్డి



### నాగర్‌కర్నూల్ జిల్లాలోని కొల్లాపూర్ మండలం జటప్రోల్‌లో సీఎం పర్యటన

- యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు శంకుస్థాపన
- కొల్లాపూర్ ప్రాంతానికి అండగా నిలుస్తుందని హామీ
- కేసీఆర్‌పై తీవ్రస్థాయి విమర్శలు గుప్పించారు
- ఈ గడ్డకు కేసీఆర్ చేసిందేమీ లేదని విమర్శించారు
- 2019లో కాళేశ్వరం కడితే 2023లో కూలింది
- 2034 వరకు పదేళ్లపాటు పాలమూరు బిడ్డ సీఎంగా ఉంటాడు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాగర్‌కర్నూల్ జిల్లాలోని కొల్లాపూర్ మండలం జటప్రోల్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు శంకుస్థాపన చేసిన అనంతరం.. బహిరంగ సభలో మాట్లాడారు. తమ ప్రభుత్వం అత్యంత వెనుకబడిన కొల్లాపూర్ ప్రాంతానికి అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. అయితే.. ఆయన ప్రసంగం ఎక్కువగా భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్‌పై తీవ్రస్థాయి విమర్శలతో

మిగతా 2 లో

## రేవంత్‌లా నేను సంచులు మోయలేదు: కేటీఆర్



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** తెలంగాణ రాజకీయాలు ఎప్పుడూ వేడిగా ఉంటాయి. ముఖ్యంగా అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం ప్రజల దృష్టిని ఆకర్షిస్తూ ఉంటుంది. ఈ మధ్య కాలంలో.. భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు

మిగతా 2 లో

- అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం
- కేటీఆర్ వ్యాఖ్యలు ఈ పోరును మరింత తీవ్రతరం
- రేవంత్‌రెడ్డికి ఎప్పటికీ కేసీఆర్ స్థాయి రాదు
- కాంగ్రెస్ పాలనతో ప్రజలకు ఎలాంటి ప్రయోజనం లేదు
- డ్రగ్స్, హీరోయిన్స్ అంటూ అనవసర ఆరోపణలు
- నేను లోకేష్‌ను కలవలేదు.. కలిసినా తప్పేంటి
- గోదావరి జలాలను చంద్రబాబుకు అప్పగించారు

## కాంగ్రెస్ ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ చేస్తోంది: బండి సంజయ్



మిగతా 2 లో

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** ఆంధ్రప్రదేశ్, తెలంగాణ జలవివాదంపై కేంద్ర మంత్రి బండి కీలక వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఏపీ, తెలంగాణ జల వివాదం పరిష్కంచాలని ప్రయత్నిస్తే తప్పుపడుతున్నారని

- ఏపీ, తెలంగాణ జలవివాదంపై కేంద్ర మంత్రి బండి కీలక వ్యాఖ్యలు
- జల వివాదం పరిష్కంచాలని చూస్తున్నాను రెండు రాష్ట్రాల ప్రయోజనాలు కాపాడతాము
- తెలంగాణకు అన్యాయం జరగనివ్వను
- తెలంగాణ వాదాన్ని రెచ్చగొట్టే ప్రయత్నం
- కాంగ్రెస్ పాలనలో అభివృద్ధిపై చర్చిద్దామా



## రాజాసింగ్ స్థానంలో ఫైర్ బ్రాండ్‌కు బీజేపీ బాధ్యతలు..!

- తెలంగాణ పైన బీజేపీ నాయకత్వం స్పెషల్ ఫోకస్
- గ్రేటర్ పరిధిలో పట్టు పెంచుకునేందుకు కొత్త వ్యూహాలు
- గ్రేటర్ ఎన్నికలే లక్ష్యంగా నిర్ణయాలు తీసుకుంటోంది
- రాజాసింగ్ రాజీనామా ఆమోదించి న పార్టీ నాయకత్వం
- రాజాసింగ్ స్థానంలో పార్టీ ఫైర్ బ్రాండ్ ను రంగంలోకి దించుతోంది
- గోషా మహల్ కు ఉప ఎన్నిక వచ్చే అవకాశం ఉంది
- మాధవీ లతను 2024 ఎన్నికల సమయంలో బీజేపీ ఎంపిక చేసింది

తెలంగాణ పైన బీజేపీ నాయకత్వం స్పెషల్ ఫోకస్ చేసింది. రాష్ట్రంలో ప్రస్తుత రాజకీయ పరిణా మాలను తమకు అనుకూలంగా మలచుకునే ప్రయత్నం చేస్తోంది. అందులోనూ గ్రేటర్ పరిధిలో పట్టు పెంచుకునేందుకు కొత్త వ్యూహాలు అమలు చేస్తోంది. రాష్ట్ర పార్టీ కొత్త అధ్యక్షుడి నియామకం తరువాత గ్రేటర్ ఎన్నికలే లక్ష్యంగా నిర్ణయాలు తీసుకుంటోంది. రాజాసింగ్ రాజీనామా ఆమోదించి న పార్టీ నాయకత్వం.. ఇప్పుడు ఆయన ఎమ్మెల్యే పదవి పైన అనర్హత వేటు కోసం స్పీకర్ కు లేఖ రాయాలని నిర్ణయించింది. రాజాసింగ్ స్థానంలో పార్టీ ఫైర్ బ్రాండ్ ను రంగంలోకి దించుతోంది.

- విశాలభారతి, స్టేట్ బ్యూరో

2 లో



## రానున్న ఐదు రోజులు వర్షాలే వర్షాలు

### తెలంగాణకు హైదరాబాద్ వాతావరణ శాఖ అలర్ట్

- రాష్ట్రంలో చురుగ్గా నైరుతి రుతుపవనాలు
- రానున్న ఐదు రోజులపాటు రాష్ట్రంలో భారీ వర్షాలు
- హైదరాబాద్‌లో భారీ వర్షపాతం
- రుతుపవనాల రాకతో వాతావరణం కాస్త చల్లబడింది
- మెదక్ జిల్లా చేగుంటలో అత్యధికంగా 2.85 సెం.మీ
- ఖరీఫ్ సాగుకు వర్షాలు ఆలస్యం కావడంతో రైతులు ఆందోళన

2 లో

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శనివారం
19.07.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## కల్తీ పాల తయారీపై ఎస్ఓటి పోలీసుల దాడి



**మేడిపల్లి, విశాలభారతి:**
మండల పరిధిలోని పర్వతాపూర్ లో కల్తీ పాల తయారీ స్థావరంపై ఎస్ఓటి పోలీసులు దాడి చేశారు. గంగుల పూడి మురళీకృష్ణ రెడ్డి అనే వ్యక్తి హైడ్రోజన్ పెరాక్సైడ్. గ్యాన్ స్కిమ్డ్ మిల్క్ పౌడర్ తో కల్తీ పాలు తయారీ చేస్తున్నట్లు గుర్తించారు. అతని వద్ద నుంచి 110 లీటర్ల కల్తీ పాలు.1.1 లీటర్ల హైడ్రోజన్ పెరాక్సైడ్.19 గ్యాన్ స్కిమ్డ్ మిల్క్ పౌడర్ ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. కల్తీ పాలు తయారు చేస్తున్న మురళి కృష్ణారెడ్డిని అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు.

# కేసీఆర్ రాసి పెట్టుకో.. 2034 వరకు నేనే సీఎం: రేవంత్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)
కొనసాగింది.

'పాలమూరు బిడ్డలు కేసీఆర్‌ను అక్కున చేర్చుకుని పార్లమెంట్‌కు పంపితే, ముఖ్యమంత్రి అయిన తర్వాత ఈ గడ్డకు ఆయన చేసిందేమీ లేదు' అని రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. ఉమ్మడి రాష్ట్రంలో కంటే కేసీఆర్ సీఎం అయ్యాక తెలంగాణలోని ప్రాజెక్టులకు ఎక్కువ అన్యాయం జరిగిందని ఆయన ఆరోపించారు. శ్రీశైలం ప్రాజెక్టు ముంపు గ్రామాల నిర్వాసితులకు, జీవో 98 ద్వారా ఇవ్వాల్సిన పరిహారం ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. వాల్మీకి, బోయలను ఎస్టీ జాబితాలో చేర్పిస్తామని చెప్పి కేసీఆర్ మాట తప్పారని, అలంపూర్, అచ్చంపేట, కొల్లాపూర్ ప్రాంతాల్లో ఉన్న ఈ వర్గాలకు ఎందుకు న్యాయం చేయలేదని ప్రశ్నించారు.

'కరీంనగర్ నుంచి పారిపోయి పాలమూరు వస్తే అండగా నిలబడ్డాం. పదేళ్ల పాలనలో ఈ ప్రాంతానికి సున్నం పెట్టింది మీరు కాదా?' అని కేసీఆర్‌ను ఉద్దేశించి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మాదిగల పిల్లలకు వైద్య విద్య సీట్లు వస్తుంటే కేసీఆర్‌కు దుఃఖం వస్తుందా అని ప్రశ్నించారు. 'పాలమూరు పచ్చగా మారుతుంటే ఎందుకంత విషం చిమ్ముతున్నావు..? ఈ జిల్లా అంటే ఎందుకింత చిన్నచూపు?' అంటూ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కేసీఆర్‌కు మద్దతిస్తున్న జిల్లా నేతలు శ్రీనివాస్‌గౌడ్, నిరంజన్‌రెడ్డికి సిగ్గుండాలని ఘాటు వ్యాఖ్యలు చేశారు.

పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి..'బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని ఎందుకు పూర్తిచేయలేదు..? కల్వకుర్తి,



నెట్టెంపాడు, బీమా, కోయిల్‌సాగర్, జూరాల ప్రాజెక్టుల పరిస్థితి ఏమైంది..? ఒక్క కాళేశ్వరం కోసం రూ.లక్ష కోట్లు ఖర్చు చేశారు. 2019లో కడితే.. 2023లో అది కూలింది. చిన్న గుడిసె వేసుకునేవాడు అయినా పదేళ్లు ఉండేట్టు నిర్మించుకుంటాడు' అంటూ కేసీఆర్ పాలనా వైఫల్యాలను రేవంత్‌రెడ్డి ఎత్తి చూపారు.

'2034 వరకు పదేళ్లపాటు పాలమూరు బిడ్డ (తాను) సీఎంగా ఉంటాడు. కేసీఆర్.. ఈ విషయాన్ని డైరీలోనో.. నీ గుండెలపైనో రాసుకో' అని సవాల్ విసిరారు. పాలమూరు నుంచే ప్రజా ప్రభుత్వాన్ని నడుపుతానని, పెండింగ్ ప్రాజెక్టులను పూర్తిచేసే బాధ్యత తీసుకుంటానని భరోసా ఇచ్చారు. రెండున్నరేళ్లలో లక్ష ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత తనదేనని హామీ ఇచ్చారు. 'ఉమ్మడి జిల్లాలోని అన్ని సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణకు ఎన్ని వందల కోట్లు ఖర్చు అయినా.. ఈ ఏడాది డిసెంబర్ 9లోపు నిర్వాసితులకు నష్టపరిహారం ఇచ్చి భూమి సేకరిస్తాం. రానున్న రెండేళ్లలో ఆ ప్రాజెక్టులు పూర్తిచేయాలని నిర్ణయించాం' అని రేవంత్‌రెడ్డి ప్రకటించారు.

ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబుకు రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి..తెలంగాణలోని ప్రాజెక్టులను అడ్డుకోవద్దని ఏపీ సీఎం చంద్రబాబునాయుడుకు రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. 'చంద్రబాబూ.. మీరు విజ్ఞులు. మీరే కల్వకుర్తి మొదలుపెట్టారు. మీరు ప్రధాన ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు పాలమూరు-రంగారెడ్డి మొదలైంది. మీ కాలంలో మొదలుపెట్టిన ప్రాజెక్టులను అడ్డుకోవడం ఏం న్యాయం..?' అని ప్రశ్నించారు. 'పాలమూరు-రంగారెడ్డి, నెట్టెంపాడు, కల్వకుర్తి, కోయిల్‌సాగర్ ప్రాజెక్టులను అడ్డుకోవద్దు. నాడు పాలమూరును మీరు దత్తత తీసుకున్నారు. చంద్రబాబూ.. మీరు బాధ్యతగా ఉండండి.. మమ్మల్ని బతకనీయండి. రాయలసీమ ఎత్తిపోతలను రద్దు చేయాలని కోరుతున్నా' అని సీఎం అన్నారు.

## రేవంత్‌లా నేను సంచులు మోయలేదు: కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)
కేటీఆర్, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మధ్య జరుగుతున్న రాజకీయ వాదోపవాదాలు ఒక నాటకాన్ని తలపిస్తున్నాయి. తాజాగా.. కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు ఈ పోరును మరింత తీవ్రతరం చేశాయి.



**కాంగ్రెస్ పాలనపై కేటీఆర్ వ్యాఖ్యలు..** 'రేవంత్‌రెడ్డికి ఎప్పటికీ కేసీఆర్ స్థాయి రాదు' అంటూ కేటీఆర్ తన విమర్శలకు పదును పెట్టారు. కాంగ్రెస్ పాలనతో ప్రజలకు ఎలాంటి ప్రయోజనం లేదని ఆయన స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం హయాంలో తెలంగాణను అనేక రంగాల్లో నెం.1గా నిలిపామని గుర్తు చేశారు. తాము తప్పు చేయలేదు కాబట్టే ఇంత ధైర్యంగా మాట్లాడుతున్నామని కేటీఆర్ పునరుద్ఘాటించారు.

ఆరోపణలు, సవాళ్లు - కేటీఆర్ మాటల్లో.. "ఆధారాలు లేకుండా డ్రగ్స్, హీరోయిన్స్ అంటూ అనవసర ఆరోపణలు చేస్తున్నారు" అని కేటీఆర్ రేవంత్‌రెడ్డిపై మండిపడ్డారు. 'దుబాయ్‌లో ఎవరో చనిపోతే నాకేం సంబంధం?' అని ప్రశ్నిస్తూ, దమ్ముంటే ఆధారాలు బయటపెట్టాలని సవాల్ విసిరారు. "ఇంకెంతకాలం ఆరోపణలు చేస్తారు? కాంగ్రెస్ ఇచ్చిన హామీల సంగతేంటి?" అంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు.

లోకేష్‌తో భేటీ, బనకచర్ల వివాదం..ఏపీ మంత్రి నారా లోకేష్‌తో కేటీఆర్ అర్ధరాత్రి రహస్యంగా కలిశారన్న ఆరోపణలపై ఆయన స్పందించారు. "నేను లోకేష్‌ను కలవలేదు.. కలిసినా తప్పేంటి? లోకేష్‌ను అర్ధరాత్రి కలవాల్సిన అవసరం నాకేంటి?" అని ప్రశ్నించారు. ఈ ఆరోపణలు చంద్రబాబుతో రేవంత్‌రెడ్డి రహస్య ఒప్పందం బయటపడటంతో చేస్తున్న 'డైవర్షన్ పాలిటిక్స్' అని కేటీఆర్ విమర్శించారు. బనకచర్ల ప్రాజెక్టు విషయంలోనూ రేవంత్‌రెడ్డి అడ్డంగా దొరికిపోయారని కేటీఆర్ ఆరోపించారు. "బనకచర్లపై చర్చించామని ఏపీ మంత్రి నిమ్మల అన్నారు.. కానీ చర్చించలేదని రేవంత్ చెప్పారు. ఇందులో నిజం ఏది?" అంటూ నిలదీశారు.

అసెంబ్లీ చర్చకు కేటీఆర్ సిద్ధం.."అసెంబ్లీలో చర్చిద్దామంటున్నారు.. మా మైక్ కట్ చేయకుండా ఉంటే చర్చకు సిద్ధం" అని కేటీఆర్ సవాల్ చేశారు. రేవంత్‌రెడ్డిని "మానసిక హాస్పిటల్‌లో చూపించాలి" అంటూ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నిలదీస్తూనే ఉంటామని, ప్రజల పక్షాన పోరాడుతామని కేటీఆర్ స్పష్టం చేశారు.

**ఢిల్లీలో రెండు రాష్ట్రాల సీఎంల భేటీ..**

**'జల' అంశాలపై చర్చలు**

'రేవంత్‌లా నేను దొంగను కాదు, సంచులు మోయలేదు' అంటూ కేటీఆర్ వ్యంగ్య బాణాలు విసిరారు. గోదావరి జలాలను చంద్రబాబుకు అప్పగించి తెలంగాణకు ద్రోహం చేశారని ఆరోపించారు. అంతేకాకుండా.. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డిల ఫోన్లను రేవంత్‌రెడ్డి ట్యాప్ చేయిస్తున్నారని కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు. తన ముఖ్యమంత్రి సీటుకు ఎసరు పెడుతున్నారనే భయంతోనే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు. త్వరలోనే ఆధారాలతో సహా అన్ని నిజాలను బయటపెడతానని కేటీఆర్ ప్రకటించారు. రేవంత్‌రెడ్డి తప్పు చేస్తే మరో ఉద్యమం తప్పదని హెచ్చరించారు.

## రాజాసింగ్ స్థానంలో ఫైర్ బ్రాండ్ కు బీజేపీ బాధ్యతలు..!



గ్రేటర్ హైదరాబాద్ గత ఎన్నికల్లో అనూహ్యంగా బలం పెంచుకున్న బీజేపీ.. ఇప్పుడు రానున్న ఎన్నికల కోసం సిద్ధం అవుతోంది. కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం వ్యూహాలకు ధీటుగా ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఆదేశించింది. త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల తరువాత పూర్తిగా గ్రేటర్ పైన ఫోకస్ పెట్టాలని ఆదేశించింది. ఇదే సమయంలో నగరంలో పార్టీకి కీలకంగా వ్యవహరించిన రాజాసింగ్ రాజీనామాను పార్టీ ఆమోదించింది. పార్టీ సింబల్ పైన గెలిచిన రాజాసింగ్ పైన అనర్హత వేటు వేయాలని స్పీకర్ కు లేఖ రాసేందుకు పార్టీ నిర్ణయించినట్లు సమా చారం. స్పీకర్ ఆమోదిస్తే జూబ్లీహిల్స్ తో పాటుగా గోషా మహల్ కు ఉప ఎన్నిక వచ్చే అవకాశం ఉంది. దీంతో..గోషా మహల్ స్థానంలో బీజేపీ కీలక నిర్ణయం తీసుకుంది. రాజాసింగ్ పార్టీని వీడటంతో.. ఆయన స్థానంలో మరో నేత కు గోషామహల్ బాధ్యతలు అప్పగించా లని పార్టీ నిర్ణయించింది. 2024 ఎన్నికల్లో హైదరాబాద్ నుంచి పార్టీ ఏరి కోరి ఎంపీ అభ్యర్థిగా ఖరారు చేసి ఎంఐఎం అధినేత అసద్ పై పోటీకి దింపిన మాధవీ లతకు గోషామహల్ బాధ్యతలు ఇచ్చేందుకు రంగం సిద్దమైంది. గోషామహల్ లో పార్టీ పట్టు జారకుండా మాధవీ లత వైపు మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. గోషామహల్ నుంచి బీజేపీ అభ్యర్థిగా రాజాసింగ్ వరుసగా గెలుస్తూ వస్తున్నారు. ఆయన ఎమ్మెల్యే పదవి పైన పార్టీ కోరుకుంటున్నట్లుగా అనర్హత వేటు పడితే బీజేపీ అభ్యర్థిగా మాధవీ లత ను బరిలోకి దింపాలని డిసైడ్ అయ్యారు. అందు కోసం ఇప్పటి నుంచే నియోజకవర్గంలో మాధవీ లతకు బాధ్యతలు కేటాయిస్తున్నారు. మాధవీ లతను 2024 ఎన్నికల సమయంలో బీజేపీ నాయకత్వం ఏరి కోరి ఎంపిక చేసింది. విరించి ఆస్పత్రుల చైర్ పర్సన్ గా ఉన్న కొంపెల్లి మాధవీ లత హిందూ ధార్మిక కార్యక్రమాలతో పాటుగా క్లాసికల్ మ్యూజికల్ సింగర్‌గా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఈమె లతామా ఫౌండేషన్ ఛైర్‌పర్సన్‌గా ఉన్నారు.

హిందుత్వం, భారతీయ సంస్కృతిపై అనర్గళంగా మాట్లాడగలరు. పాత బస్తీలో ఎవరికెలాంటి సమస్య వచ్చినా అందుబాటు లో ఉండేవారు. మాధవీ లతను ఎంఐఎం అధినేత అసద్ పైన బీజేపీ అభ్యర్థిగా పార్టీ బరిలోకి దించింది. ఆ ఎన్నికల్లో మాధవీ లతకు 323,894 ఓట్లు వచ్చాయి. గతం కంటే బీజేపీకి ఓట్లు పెరిగాయి. ఇక, ఇప్పుడు గోషామహల్ బాధ్యతలు మాధవీ లతకు ఇవ్వటం.. రాజాసింగ్ ప్రచారం లో ఉన్నట్లుగా శివసేనలో చేరితే పోటీ ఆసక్తి కరంగా మారటం ఖాయంగా కనిపిస్తోంది.

## ఘనంగా అంబేద్కర్ అవగాహన సదస్సు

**కూకట్ పల్లి, విశాలభారతి:**
బడుగు బలహీనల వర్గాల ఆశాజ్యోతి న్యాయ కోవిదుడు ముక్ నాయక్ పత్రిక సంపాదకులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలంలో ఎక్మాయి గ్రామం ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అవగాహన సదస్సు సభ ఏర్పాటు చేశారు.అనంతరం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా అధ్యక్షులు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు కాడారం వినయ్ కుమార్ మాట్లాడుతూ సమ సమాజ స్థాపన కోసం అహర్నిశలు కృషి చేసి భారత రాజ్యాంగం రచించిన అంబేద్కర్ మాల మాదిగలకే పరిమితం కాదని కొంతమంది తమ పబ్బం గడుపుతున్నారని వారు అన్నారు. ఈ సందర్భంగా అలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బేగరి రాజు మాట్లాడుతూ సంఘాలు సంఘటితమై తమ హక్కుల కోసం పోరాటం చేయాలని వారు కొనియాడారు.ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ బోధించు..సమీకరించు.. పోరాటం..నినాదంతో రాష్ట్రంలో గొప్ప యువజన సంఘంగా కొనసాగుతుంది. అని అన్నారు ఈ సందర్భంగా అలిండియా అంబేద్కర్ యువజన సంఘం గేటర్ హైదరాబాద్ అధ్యక్షులు కర్కా నాగరాజ్ మాట్లాడుతూ అంబేద్కర్ యువజన సంఘం నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లో



1977 లో ఆంధ్రప్రదేశ్ అంబేద్కర్ యువజన సంఘంగా ఏర్పాటు జరిగి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతం అలిండియా అంబేద్కర్ యువజన సంఘం ఏర్పాటు జరిగింది అన్నారు అమరవీరుల త్యాగంతో కొనసాగుతున్న సంఘం అంబేద్కర్ సంఘం అన్ని అన్నారు. అంబేద్కర్ యువజన సంఘంలో సభ్యులుగా కొనసాగడం అంటే అదృష్టంగా భావించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి అప్పల రాజు, అలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి దాసరి ప్రభు, మాజీ ఎంపీటీసీ మాల కాశప్ప,మాల బసప్ప, పుషముల్లా షామప్పా, జిల్లా శంకర్,పోషముల్లా వెంకటప్ప,మాల శ్రీమంత్, ముటుపూర్ రాజు, మాల వెంకటప్ప, లక్మారి షమప్ప లక్మారి తమప్ప,వెంకటప్ప,మాల ఉషానప్ప తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ చేస్తోంది: బండి సంజయ్

(మొదటి పేజీ తరువాయి)
మండిపడ్డారు. నీటి విషయంలో రెండు రాష్ట్రాల ప్రయోజనాలు కాపాడతామని స్పష్టం చేశారు. ఈ సమస్యను జల వివాదం కమిటీ పరిష్కరిస్తుందని చెప్పుకొచ్చారు. నీటికి సంబంధించి తెలంగాణకు అన్యాయం జరగనివ్వమని వెల్లడించారు. బీఆర్ఎస్ వాళ్లు మళ్లీ తెలంగాణ వాదాన్ని రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. అప్పుడు కిషన్ రెడ్డి ఫోన్ ట్యాప్ చేశారని.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నట్టు అనుమానం వస్తోందని ఆరోపించారు.



**ఎందుకు అరెస్ట్ చేయలేదు?**

ఫోన్ ట్యాపింగ్‌తో కేసీఆర్ జల్సాలు చేశారని విరుచుకుపడ్డారు బండి సంజయ్. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఒక్కటే అంటూ వ్యాఖ్యలు చేశారు. 'తెలంగాణలో ఏ గ్రామానికైనా వస్తా. బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనలో అభివృద్ధిపై చర్చిద్దామా?. ఇందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ సిద్ధమా?' అంటూ సవాల్ విసిరారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనలో ప్రజలు విసిగిపోయారన్నారు. రెండు పార్టీల నేతలు తిట్టుకోవడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. కాంగ్రెస్ నేతలను ప్రజలు నిలదీస్తున్నారని, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ ఎక్కువ స్థానాలు గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

సర్పంచ్‌లు, ఎంపీటీసీలే తమ ప్రచార కర్తలని తెలిపారు. గ్రామపంచాయతీ సిబ్బందికి జీతాలు ఇవ్వడం లేదని.. గ్రామీణ వ్యవస్థ సర్వనాశనం అవుతోందని అన్నారు. తెలంగాణ ప్రజల పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడినట్టైందంటూ వ్యాఖ్యలు చేశారు కేంద్రమంత్రి. తెలంగాణకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి శనివారం వస్తున్నారని, వ్యాగన్ ఫ్యాక్టరీని ప్రారంభిస్తారని తెలిపారు. అన్ని స్కామ్‌లు పక్కకు పోయాయని.. ఏ ఒక్క స్కామ్‌లోనూ కేసీఆర్ కుటుంబాన్ని ఎందుకు అరెస్ట్ చేయడం లేదని ప్రశ్నించారు. రెండు పార్టీలు ఒక్కటే అని.. 'నువ్వు కొట్టినట్టు చెయ్ నేను ఏడ్చినట్టు చేస్తా' అనే ధోరణిలో ఉన్నారంటూ కేంద్రమంత్రి బండి వ్యాఖ్యలు చేశారు.

**బీసీలకు అన్యాయం..**

మరోవైపు బీసీలకు రేవంత్ సర్కార్ అన్యాయం చేస్తోందని ఆరోపించారు. 42 శాతంలో 10 శాతం ముస్లింలే ఉన్నారని.. ఇప్పటికే ఉన్న 23 శాతంలో అదనంగా ఇచ్చేది ఐదు శాతమే అని అన్నారు. బీసీలకు వైఎస్ రాజశేఖర్ రెడ్డి తీవ్ర అన్యాయం చేశారని మండిపడ్డారు. ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించడంతో ప్రజాప్రతినిధులు కావాల్సిన బీసీల స్థానాల్లో ఎంఐఎం వాళ్లు అయ్యారన్నారు. ఇప్పుడు జనాభా దామాషా ప్రకారం బీసీలకు మాత్రమే 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని.. దాంట్లో ముస్లింలను కలపొద్దని కేంద్రమంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు.

## రానున్న ఐదు రోజులు వర్షాలే వర్షాలు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
తెలంగాణకుహొ హైదరాబాద్ వాతావరణ శాఖహొ అలర్ట్ జారీ చేసింది. రాష్ట్రంలో నైరుతి రుతుపవనాలు చురుగ్గా మారాయిని చెప్పారు. దీని ప్రభావంతో రానున్న ఐదు రోజులపాటు రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అన్నారు. రుతుపవన ద్రోణి బుధవారం రాజస్థాన్ పరిసర ప్రాంతాలలోని అల్పపీడనం మీదుగా ఈశాన్య బంగాళాఖాతం వరకు కొనసాగుతోందని అన్నారు. దీని ప్రభావంతో ఈ నెల 22వ తేదీ వరకు తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ ప్రకటించింది. నల్లగొండ, మహబూబ్‌నగర్, ఆదిలాబాద్, వరంగల్, ఖమ్మం, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల్లోహొఅక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయనిహొ వాతావరణ శాఖ అంచనా వేసింది. గడిచిన 24 గంటల్లో హైదరాబాద్, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిశాయని వెల్లడించింది. అత్యధికంగా మెదక్ జిల్లా చేగుంటలో 2.85 సెం.మీ వర్షపాతం నమోదైనట్లు తెలిపారు. నేడు పలుచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

ప్రస్తుతం తెలంగాణలోహొరుతుపవనాల రాకతో వాతావరణంహొకాస్త చల్లబడింది. గత కొన్ని రోజులుగా అధిక ఉష్ణోగ్రతలు నమోదైనప్పటికీ.. నైరుతి రుతుపవనాల విస్తరణతో ఉపశమనం లభించింది. అయితే, ఈ ఏడాది రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు ఆందోళన కలిగిస్తున్నాయి. జూలై మధ్య భాగం వరకు కూడా ఆశించిన స్థాయిలో వర్షపాతం నమోదు కాలేదు. ఇది వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రభావం చూపుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఖరీఫ్ సాగుకు అవసరమైన వర్షాలు ఆలస్యం కావడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

రానున్న రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటం కొంతవరకు ఊరటనిచ్చింది. అయితే, ఈ వర్షాలు లోటు వర్షపాతాన్ని ఎంతవరకు పూడ్చగలవు అన్నది వేచి చూడాలి. రాష్ట్రంలోని జలాశయాల్లో నీటి నిల్వలు కూడా ఆశించిన స్థాయిలో లేవు. కాబట్టి, ప్రభుత్వం, రైతులు దీర్ఘకాలిక ప్రణాళికలతో వర్షాభావ పరిస్థితులను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలి. భూగర్భ జలాల పెంపుదల, నీటి సంరక్షణ చర్యలు, ప్రత్యామ్నాయ పంటల సాగు వంటి చర్యలు ఈ సవాళ్లను ఎదుర్కోవడంలో కీలకమని వాతావరణ నిపుణులు అంటున్నారు.

## "మంచితనానికి ప్రతిరూపం


**మహబూబాబాద్ జిల్లా కురవి, విశాల భారతి):**



"ప్రభుత్వ ఉద్యోగం అనేది కేవలం జీతం కోసం చేసే పని కాకుండా, ప్రజల విశ్వాసానికి న్యాయం చేయడమే లక్ష్యం కావాలి. అలాంటి సిద్ధాంతానికి నిలువెత్తు నిదర్శనంగా ఉన్నారు. అని జర్నలిస్ట్ దేవేందర్ హృదయపూర్వక సందేశాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా దేవేందర్ మాట్లాడుతూ "మాట తప్పని, పని మానని అధికారి అంటే ఎవరు? అనుకుంటే మా జిల్లా ప్రజలకు వెంటనే గుర్తొచ్చేది రవికుమార్ పేరు. ఆయన సేవల వల్ల ప్రభుత్వ వ్యవస్థపై ప్రజలకు తిరిగి విశ్వాసం కలుగుతోంది. అవినీతి లేని పాలన సాధ్యమేనని ఆయన నిరూపించారు. కురవి మండలంలో ఆయన ఒక మార్గదర్శకుడు, మానవతా దృక్పథంతో నడిచే అధికారిగా పేరు తెచ్చుకున్నారు." రవికుమార్ అధికారి గా ఉన్న ప్రతి గ్రామంలో ప్రజల కష్టాలను తన బాధలుగానే భావించి పరిష్కరించడానికి చేసే కృషిని ప్రశంసిం చారు. పేదలకు, రైతులకు, వృద్ధులకు, వితంతువులకు అర్జెంటుగా సహాయం అవసరమైన సందర్భాల్లో ఆయన స్పందన వేగంగా, నిజాయితీగా ఉండడం వల్ల ప్రజలు ఆయనపై అమితమైన విశ్వాసం కలిగి ఉన్నారు. అంతేకాకుండా, "ప్రతి ఒక్క సమస్యను ప్రాధాన్యంగా తీసుకుని అధికార వ్యవస్థలో పరిష్కార మార్గాలు వెతికే రవి, రెవెన్యూ శాఖలో పని చేస్తున్న అధికారులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. "ఇలాంటి ఆదర్శవంతులైన అధికారులే ప్రజాస్వామ్యానికి బలాన్ని చేకూర్చగలరు. రవికుమార్ జన్మదినం సందర్భంగా, ఆయన ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని, మరిన్ని పదవుల్లో ప్రజలకు సేవచేయాలని కోరుకుంటున్నాను" అని దేవేందర్ సందేశాన్ని ముగించారు. పలువురు యువ నాయకులు, సంఘ సంస్థల ప్రతినిధులు, జర్నలిస్టులు ఈ శుభాకాంక్షల సందేశాన్ని పంచుకుంటూ, రవికుమార్ సేవలను ప్రశంసిస్తున్నారు.

## సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమం

**తుంగతుర్తి, విశాలభారతి:**
మండలంలో తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ కళాశాల బాలికల తుంగతుర్తి యందు వర్ష కాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల గురించి పిహెచ్సి రావులపల్లి వైద్యాధికారి డాక్టర్ లింగమూర్తి ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.వర్ష కాలంలో వర్షాలు పడడం వలన మన ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండడం వలన దోమల స్థావరాన్ని ఏర్పాటు చేసుకొని అవి కుట్టడం వలన మలేరియా, డెంగ్యూ,చికెన్ గున్యా వ్యాధి గ్రస్తుల నుండి ఒకరి నుండి మరొకరికి కుట్టి వ్యాప్తి చేస్తాయని, ముఖ్యంగా ఈ వర్ష కాలంలో నీరు కలుషితం కావడం వలన,కలుషితమైన ఆహారం పదార్థాలు , ఈగలు వాలిన ఆహార పదార్థాలు తినడం వలన , టైఫాయిడ్,నీళ్ల విరేచనాలు,బంక విరేచనాలు, కలరా సంభవించే అష్కరం ఉన్నందున వ్యక్తి గత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, వేడి వేడి ఆహార పదార్థాలు తీసుకోవాలని, నీళ్ళు కాచి వడబోసి త్రాగాలని అవగాహణ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి కే రవికుమార్ హెల్త్ అసిస్టెంట్స్ గాజుల సోమన్న నర్సింహ చారి యాదగిరి తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ అరుణ, బి మంజుల , ఉపాధ్యాయులు, ఆశ కార్యకర్తలు,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శుక్రవారం
18.07.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com




## నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన కళ్లెం

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**
హయత్ నగర్ డివిజన్లోని భాగ్యలత బీడీఎల్ కాలనీ నూతన కార్యవర్గ సభ్యులు శుక్రవారం హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ని వారి నివాసంలో కలవడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ బీడీఎల్ నూతన కార్యవర్గ సభ్యులను శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలుపుతూ కాలనీ అభివృద్ధి పనులకు ఎల్లవేళలా సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు.అదేవిధంగా బీడీఎల్ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు ఈ ఆదివారం రోజున కాలనీలో అంగరంగ వైభవంగా నిర్వహించే బోనాల పండుగ కార్యక్రమంలో కార్పోరేటర్ ని ముఖ్య అతిథులుగా పాల్గొనవలసిందిగా ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు కృష్ణారెడ్డి, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు బాబు, కొండల్ రెడ్డి, శ్రీనివాస్, బాల సిద్ధులు, చంద్రశేఖర్ , జనార్దన్ రెడ్డి, జంగారెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, కృష్ణారెడ్డి, మోహన్ రెడ్డి, లింగం,కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.




## దేవాలయ నిర్మాణ పనులను పరిశీలించిన మాజీ కౌన్సిలర్ మణెమ్మ

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**
పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ పరిధిలోని పసుమాముల గ్రామం మూడో వార్డు కళానగర్ నందు శ్రీ పోచమ్మ తల్లి కోట మైసమ్మ దేవాలయ నిర్మాణ పనులను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ మనెమ్మ రామలింగం మాట్లాడుతూ... పసుమముల గ్రామం మూడో వార్డు కళానగర్ నందు శ్రీ పోచమ్మ తల్లి కోట మైసమ్మ దేవాలయ నిర్మాణం పనులు జరుగుతున్న సందర్భంగా కళానగర్ బస్తీ వాసుల పిలుపుమేరకు ఆలయ ప్రాంగణానికి వెళ్లి ఆలయ నిర్మాణ పనులను పరిశీలించడం జరిగిందని, ఆలయ పనులను పరిశీలించి పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించడం జరిగింది, ఈ కార్యక్రమంలో పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ మాజీ కోఆప్షన్ నెంబర్ కొత్తపల్లి శంకరయ్య గౌడ్, కళానగర్ బస్తి వాసులు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మాజీ మంత్రి పుట్టినరోజు వేడుకలు

**అడ్డ గూడూరు, విశాలభారతి:**
మండల కేంద్రంలో మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచి పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దర్శనాల అంజయ్య, పూలపల్లి జనార్దన్ రెడ్డి, పాశం విష్ణువర్ధన్ రావు, నాగులపల్లి దేవగిరి, మాదాను ఆంథోని, వెంపర్ల నర్సిరెడ్డి, గజ్జెల్లి రవి, దాసరి బాలరాజు, బాలెంల రాజు, బాలెంల అయోధ్య, బాలెంల బాబు,పరుశరాములు రామకృష్ణ, బాబురావు, నాగేష్ నాయుడు,పొన్నాల నవీన్,గణేష్ పసుల కిరణ్, గూడెపు పరమేష్ సురేష్, మందుల కిరణ్, దర్శనాల మహేందర్,తలపాక మహేష్ తోట నవీన్,చిలుక పరశురాములు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## రాష్ట్ర బిజెపి అధ్యక్షులుని కలిసిన మోడపు సత్యనారాయణ గౌడ్

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**
తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ఎన్ రాం చందర్ రావు ని తార్నాక లోని తన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి వారిని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని బిజెపి రాష్ట్ర నాయకులు మోడపు సత్యనారాయణ గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో భారత జనతా పార్టీని రాబోయే స్థానిక సంస్థల్లో అత్యధిక స్థానాలు కైవసం చేసుకోవడం ఖాయమని తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీని అధికారంలోకి తీసుకురావడమే ముఖ్య లక్ష్యంగా రాష్ట్ర అధ్యక్షులు రాం చందర్ రావు పనిచేయడం జరుగుతుందని వారి పై ఉన్న నమ్మకం, ఆత్మవిశ్వాసాన్ని దృష్టిలో పెట్టుకొని తెలంగాణ రాష్ట్ర అధ్యక్షత పదవిని అప్పజెప్పడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో బిజేవైఎం నాయకులు చెవుల శ్రీహరి తో పాటు భారత జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ కలహాలతో ఆత్మహత్య



**రాజేంద్రనగర్, విశాలభారతి:**
కుటుంబ కలహాలతో ఓ వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మైలార్దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం జరిగింది. పోలీసుల కథనం.. కాటేదాన్ టీఎన్జీవోఎస్ కాలనీకి చెందిన ఆనంద్ రెడ్డి (41) డ్రైవర్ గా పని చేస్తుండేవాడు. కొన్ని రోజులుగా ఆయన ఖాళీగా ఉంటున్నాడు. కొంతకాలంగా ఇంట్లో గొడవలు జరుగుతున్నాయి. మనస్థాపం చెందిన ఆనంద్ రెడ్డి గురువారం తన ఇంట్లో సీలింగ్ ఫ్యాన్ కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సమాచారం అందుకున్న ఇన్స్పెక్టర్ నరేందర్ తన సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. కేసు దర్యాప్తులో చేస్తున్నట్లు ఇన్స్పెక్టర్ తెలిపారు.

# కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన సిపిఎం నాయకులు



- సర్వేనెంబర్ 283 ప్రభుత్వ భూమిని రక్షించాలి
- సిపియం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల యాదయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు ఏర్పుల నరసింహ

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**
అబ్దుల్లాపూర్మెట్ మండలం కేంద్రంలో సర్వేనెంబర్ 283 ప్రభుత్వ భూమిని రక్షించాలని సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల యాదయ్య,జిల్లా కార్యవర్గ సభ్యులు ఏర్పుల నరసింహ మాట్లాడుతూ అబ్దుల్లాపూర్మెట్ మండలం కేంద్రంలో ఎమ్మార్వో ఆఫీస్ చుట్టూ ఉన్నటువంటి సర్వేనెంబర్ 283 ప్రభుత్వ భూమి దాదాపు 80 ఎకరాలు, లక్షల కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమిని 2006 సంవత్సరంలో పిఓటి కింద తీసుకున్నప్పటికీ కొంతమంది దళారులు,రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు,రెవిన్యూ అధికారులతో కుమ్మక్కై కోర్టు ఆర్డర్ ఉందని యదేచ్ఛగా భూమిని కబ్జా చేసి చుట్టూ ఫ్రీ కాస్ట్ తో కాంపౌండ్ వాల్ నిర్మిస్తున్నారు అని, తాసిల్దార్ కార్యాలయం ముందున్న భూమిలో గత సంవత్సరం రెవెన్యూ అధికారులు ఇది ప్రభుత్వ భూమి అని కట్టిన ఇండ్లను కూల్చివేయడం జరిగింది,కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మళ్లీ ఆ భూమిలో ఇండ్ల నిర్మాణం చేపడుతున్నట్టు ఎవరు పట్టించుకున్న పాపాన పోవట్లేదని రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు కొంతమంది దళారులు కలిసి ప్లాట్లు చేసి లక్ష రూపాయలు సొమ్ము చేసుకుంటున్నట్లు తెలిపారు, ఈ ప్రభుత్వ భూమిని రక్షించి స్థానికంగా నివసిస్తున్న పేద ప్రజలకు వ్యవసాయానికి కానీ ఇంటి నిర్మాణానికి ఇవ్వాలని సిపిఎం పార్టీ తరఫున డిమాండ్ చేస్తూ కలెక్టర్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది, వెంటనే ప్రభుత్వ అధికారులు స్పందించి ప్రభుత్వ భూమిని దళారుల నుండి రియల్ ఎస్టేట్ వ్యాపారస్తుల చెరలో చిక్కకుండా రక్షించాలని కోరారు, ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు వరకాల ముత్యాలు, ఎలకపల్లి మహేష్, బాలరాజు, సత్తయ్య, బిక్షపతి తోపాటు సిపిఐ పార్టీ మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ ఇంటిముందు ధర్నా చేస్తా: మాజీ మంత్రి ఎర్రబెల్లి

**దేవరుప్పుల, విశాలభారతి:**
పాలకుర్తి నియోజకవర్గంలో రైతులకు ఆధారమైన వ్యవసాయానికి కావలసిన మీరు అందించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అన్యాయం చేకూరుస్తున్నారని, కాలువల ద్వారా చెరువులు, చెక్ డ్యామ్ లు, నింపాలని రైతుల పక్షాన భారీ ఎత్తున రైతులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి దేవరుప్పుల మండలం, మాధాపురం కెనాల్ నుండి శాతాపురం కెనాల్ వరకు పాదయాత్ర చేసిన రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.వానాకాలంలో వర్షాలు కురవక దేవాదుల కెనాల్ కాలువలో నీళ్ళు విడుదల చేయకపోవడంతో రైతులు కష్టాలను తెలుసుకొని వారితో మాట్లాడి వారికి మనో ధైర్యాన్ని నింపడానికి పంటపొలాలను రైతులతో కలిసి పరిశీలించి వారం రోజులలో దేవాదుల కాలువలో నీళ్లు వదలకుంటే సీఎం రేవంత్ రెడ్డి ఇంటిముందు ధర్నా చేస్తానని, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో మాజీ జీసీసీ చైర్మెన్ ధరావత్ గాంధీ నాయక్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా



సుందర్ రాంరెడ్డి,బబ్బూరి శ్రీకాంత్ గౌడ్, దేవరుప్పుల, పాలకుర్తి మండలాల పార్టీ అధ్యక్షులు తీగల దయాకర్ గౌడ్, పసునూరి నవీన్, మాజీ మండల అధ్యక్షుడు బస్వ మల్లేష్, మాజీ ఎంపీపీ కొల్లూరు సోమయ్య, మాజీ వైస్ ఎంపీపీ కత్తుల విజయ్ కుమార్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంసింగ్ నాయక్, మండల యూత్ అధ్యక్షుడు నవీన్ నాయక్,మండల నాయకులు యేల సోమ సుందర్,వంగ అర్జున్,కోతి ప్రవీణ్,సుడిగెల హనుమంత్, తాటిపెల్లి మహేష్,అనంతోజు కృష్ణమూర్తి, మండల నాయకులు, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు,గ్రామ పార్టీ అధ్యక్షులు, యువజన నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి

**పెద్ద అంబర్పేట్, విశాలభారతి:**
పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ లక్ష్మారెడ్డి పాలెం ఫ్లైఓవర్ మహేంద్ర షోరూం ఎదురుగా ఒక గుర్తు తెలియని వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇన్స్పెక్టర్ నాగరాజ్ గౌడ్ తెలిపిన వివరాల వివరాల ప్రకారం షోరూం ఎదురుగా శుక్రవారం తెల్లవారుజామున 4:30 నిమిషాల నుండి 6:00 గంటల సమయంలో ఒక గుర్తు తెలియని వ్యక్తికి రోడ్డు ప్రమాదం జరిగింది, అతని వయసు దాదాపు 45 నుండి 50 సంవత్సరాలు కలిగి ఉంటాడు, మృతుడు రోడ్డుపై నడుచు కుంటూ వెళ్తుండగా గుర్తు తెలియని వాహనం టక్కర్ ఇవ్వటం వల్ల తీవ్ర రక్తం గాయాలతో ఆ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందినట్లుగా తెలిసిందని అన్నారు, మృతుడి కుడి చేతి పై ఎన్ బాలమణి అని పచ్చబొట్టు ఉందని వంటి మీద మెరూన్ రంగు డబ్బాల లుంగి, బ్లూ కలర్ అండర్ వేర్ ఉన్నట్లు తెలిపారు, ఈ వ్యక్తి ఆచూకీ తెలిసినట్లు అయితే హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఎస్సై వెంకట్ రెడ్డి,ఫోన్ నెంబర్ 8712662285 ను సంప్రదించాలని తెలిపారు.

# విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన టీచర్‌ను ఉద్యోగం నుంచి తొలగించాలి

- నిర్లక్ష్యం వహిస్తున్న ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్‌లపై
- శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ డిఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు
- యం.శాంతికుమార్, పిడియస్యు జిల్లా కార్యదర్శి దేవేందర్




**మహబూబాబాద్, విశాలభారతి:**
మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం నామాలపాడు లోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ లో పనిచేస్తున్న టీచర్ గణపతి గర్గో ఆ పాఠశాలలో చదువుతున్న అమ్మాయిల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారని వారిపై చర్యలు తీసుకోకుండా ప్రిన్సిపల్,వైస్ ప్రిన్సిపాల్ అతనికి సహకరిస్తున్నారు వారి పైన కూడా శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని డిఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు మాళోత్ శాంతికుమార్,పిడియస్యు జిల్లా కార్యదర్శి బానోత్.దేవేందర్ లు డిమాండ్ చేశారు.మానుకోట గిరిజన జిల్లాలో ఉన్నటువంటి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలలో ఉత్తర భారత దేశానికి చెందిన టీచర్లు రెగ్యులర్ ఉద్యోగులుగా పనిచేస్తూ గిరిజన విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తూ అమ్మాయిలపై చేయి వేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని,ఈ విషయం బయట తెలిస్తే నీకు ఇంటర్ రెండవ సంవత్సరంలో ప్రవేశం కల్పించమని భయభ్రాంతులకు గురి చేస్తున్నావిద్యార్థినీ సీబీఎస్ఈ సెంట్రల్ సిలబస్ రూల్ ప్రకారం ఇంటర్ ఫస్ట్ ఇయర్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులు ఇంటర్ సెకండియర్ లో ప్రవేశం పొందాలంటే ఇంటర్ ఫస్టియర్ లో కంపల్సరీ పాస్ కావాలని విద్యార్థులకు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఆ విధానం పాస్ మార్కులు పొందాలంటే ఆ స్కూల్ లో విద్యా బోధన చేసే టీచర్లు తమకు అనుకూలంగా ఉండే విద్యార్థిని,విద్యార్థులకు మాత్రమే పాస్ చేస్తారని తమకు వ్యతిరేకంగా ఉండి టీచర్ల మాట వినని టీచర్లకు సహకరించని విద్యార్థిని విద్యార్థులకు కావాలని ఉద్దేశపూర్వకంగానే ఫెయిల్ చేయడం జరుగుతుందని అన్నారు.ఇదే సంఘటన ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల నామాలపాడులో జరిగిందని అన్నారు. అదేవిధంగా ఈఎంఆర్ఎస్ లలో పనిచేస్తున్న అవుట్సోర్సింగ్ ఉద్యోగుల పట్ల చులకన వహిస్తూ రెగ్యులర్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులుగా బేదాభిప్రాయాలు సృష్టిస్తు ఉత్తర భారతదేశానికి చెందిన రెగ్యులర్ ఉద్యోగులు తమ ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్నారని తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగాలు పొంది తెలంగాణ ప్రభుత్వం ఇచ్చే జీతాలు తీసుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించే కూడు తిని తెలంగాణ రాష్ట్ర గిరిజన విద్యార్థుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తూ రెగ్యులర్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు అంటూ తమ ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్న ఉద్యోగులపై వెంటనే కఠిన పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారూ.అదే విధంగా అమ్మాయిల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన, ఉద్యోగుల పట్ల దక్షిణ భారతదేశం అనే విధంగా వేదాభిప్రాయాలు సృష్టిస్తున్న వారిపై వెంటనే చట్ట పరమైన చర్యలు తీసుకొని వారిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఏకలవ్య మోడల్ పాఠశాలపై నిర్లక్ష్యం వహిస్తున్న ప్రిన్సిపల్,వైస్ ప్రిన్సిపల్ హౌస్ మాస్టర్ శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కేళోత్ సాయికుమార్, గుగులోత్.సూర్య ప్రకాష్,భూక్య శ్రీకాంత్, పిడియస్యు జిల్లా నాయకులు ప్రేమ్,బాలు,నవీన్,అజిత్, సురేష్ పాల్గొన్నారు.

## మంత్రసాని కోయిలమ్మ ఇక లేరు



**వాజేడు, విశాలభారతి:**
వాజేడు మండల పరిధి పేరూరు గ్రామపంచాయతీలో 1950 సంవత్సరం నుండి అనతి కాలంలో వైద్యులు సౌకర్యం లేని ఏజెన్సీ ప్రాంతంలో అనేకమందికి పురుడువోసిన ఏకైక మంత్రస్థాని కోకిల ముత్తమ్మ ఈరోజు మరణించడం చాలా బాధాకరం అనేక మంది ఏజెన్సీ గిరిజన ప్రాంతంలో ప్రభుత్వ వైద్య సౌకర్యం లేని సమయంలో అంతా నేనే అంటూ ధైర్యంగా ఎంతోమందికి పుండు పోసిన వైద్యురాలు కోయిలమ్మ ఈరోజు మరణించడంతో పేరూరు గ్రామంలో ప్రజలు శోకసముద్రంలో నిమగ్నమైపోయారు. ఆమె ధైర్యంవాళ్ళు ఒక దేవుడి ఆజ్ఞ అనే విధంగా అనేక కష్టమైన గర్భిణీ స్త్రీలకు పురుడుబోసిన మహోత్మరాలు కోగుల ముత్తమ్మ ఇక లేరు అనే సందేశాన్ని జీర్ణించుకోవడం ఎవరు నమ్మడం లేదు ఆమె దహన సంస్కరణ దళిత సంఘ నాయకులు అంగర వైభవంగా నిర్వహించారు.

# ఘనంగా జగదీష్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు





**మునుగోడు, విశాలభారతి:**
తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి వర్యులు, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో కేక్ కటింగ్ చేసి బాణసంచా కాల్చి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మందుల సత్యం, మండల ప్రధాన కార్యదర్శి పగిళ్ల సతీష్ ,మండల సంయుక్త కార్యదర్శి మదనబోయిన పరమేష్,మాజీ ఎంపీటీసీ పోలగోని సైదులు, మాజీ ఎంపీటీసీ ఈద శరద్ బాబు, మాజీ సర్పంచ్ గజ్జల బాలరాజ్, మాజీ ఉపసర్పంచ్ మేకల శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ జంగిలి సాంబయ్య, సోషల్ మీడియా కన్వీనర్ దోటి కరుణాకర్, మారగోని అంజయ్య దాంనరసింహ, ఐతరాజు పర్వతం, వరంగంటి శంకర్, అయితగోని విజయ్, యడవెల్లి సురేష్, పందుల సురేష్, బండారు శ్రీనివాస్, పందుల రాజేష్, జీడిమడ్ల జలంధర్, గోదాల సాగర్ రెడ్డి, కట్కూరి శీను, నందిపాటి వెంకన్న, ఎల్లంకి యాదగిరి, అయితగోని శేఖర్ పాల్గొన్నారు.

**తుంగతుర్తిలో...**
మాజీ మంత్రి వర్యులు సూర్యాపేట ఎమ్మెల్యే గుంత కండ్ల జగదీష్ రెడ్డి గారి పుట్టినరోజు వేడుకలు తుంగతుర్తి లో ఘనంగా నిర్వహించడం జరిగింది. తెలంగాణ తల్లి విగ్రహం వద్ద కేకు కట్ చేసి వేడుకలు జరుపుకోవడం జరిగింది. వారికి దేవుడు ఆయురారోగ్య లు కలిగించి భవిష్యత్ లో ఉన్నత రాజకీయ అవకాశం కలిగే విధంగా ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లానాయకులు గుండాగానీ రాములుగౌడ్ మాజీ వైస్ ఎంపీపీ లు శ్రీశైలం. శ్రీనివాస్. మండల నాయకులు గోపగాని రమేష్. కడారి దాసు మల్యాల రాములు. గుడిపాటి వీరయ్య. మల్లెపాక రాములు. లాకావత్ దశరద. లాకావత్ యాకూబ్. ఉప్పుల నాగమల్లు. గోపగాని వెంకన్న. బొంకూరి మల్లేష్. మరియు అన్ని గ్రామాల బి.ఆర్.ఎస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

**చౌటుప్పల్‌లో...**
పట్టణ కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ మండల మరియు పట్టణ అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్, బొమ్మిడి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఉమ్మడి నల్గొండ జిల్లా మాజీ మంత్రివర్యులు సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు కేక్ కట్ చేసి స్వీట్లు పంచి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగదీశ్వర్ రెడ్డి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు ఇంకెన్నో జరుపుకోవాలని ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఎంతో అభివృద్ధి పథంలో నడిపించి తెలంగాణ రాష్ట్రానికి తలమానికంగా ముందు ఉంచారని అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పెద్దిటి బుచ్చిరెడ్డి,చిన్నం బాలరాజు, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి,తాండూరు పరమేష్,శ్రీనివాస్ గౌడ్,ఢిల్లీ శంకర్ రెడ్డి,కొత్త పర్వతాలు యాదవ్, ఆరుట్ల లింగస్వామి,సతీష్ గౌడ్,కానుగు బాలరాజు, బొంగు మల్లేశం గౌడ్, అతుర్పాషా, ముషీర్, చేవగోని మహేష్ గౌడ్,మెట్టు మహేశ్వర్ రెడ్డి, గోశిక భాస్కర్, బండ శ్రీకాంత్, కొయ్యడ శేఖర్ గౌడ్, కానుగు శివ,చింతల మహిపాల్ రెడ్డి, విజయ్, ఊదరి రాజేష్, చాంద్ పాషా, శివ, మహేష్ పాల్గొన్నారు.



### జగదీశ్వర్ రెడ్డికిజి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన దండెం రామ్ రెడ్డి



**పెద్ద అంబర్పేట్, విశాలభారతి:**
తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, సూర్యాపేట నియోజకవర్గ శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి జన్మదిన సందర్భంగా వారి నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఇబ్రహీంపట్నం నియోజకవర్గ బీ ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దండెం రామ్ రెడ్డి తో పాటు టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### బోనాల పండుగను శాంతియుతంగా జరుపుకోవాలి



**మేడిపల్లి, విశాలభారతి:**
మేడిపల్లి పరిధిలో ఈనెల 20న ఆదివారం నాడు నిర్వహిస్తున్న బోనాల పండుగ సందర్భంగా మేడిపల్లి ఇన్స్పెక్టర్ ఆర్ గోవిందా రెడ్డి అధ్యక్షతన వివిధ ఆలయాల చైర్మన్ లతో మరియు ఆర్గనైజర్లతో సమావేశం ఏర్పాటు చేశారు.సమావేశంలో ప్రజలు శాంతియుత మార్గంలో జరుపుకోవాలని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా బందోబస్తు ఏర్పాటు లపై చర్చించారు. అల్లరిమోకలపై ప్రత్యేక నిఘా ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో వివిధ కాలనీ చైర్మన్లు, ఆలయ చైర్మన్లు, ఆర్గనైజర్లు, ఎస్సైలు వీరబాబు ,తిరుపతి, ఉదయ భాస్కర్, యాకన్న పాల్గొన్నారు.

## ఘనంగా కామ్రేడ్ దొడ్డ నారాయణరావు సంతాప సభ



**తిరుమలగిరి, విశాలభారతి:**
మండల చౌరస్తాలో శుక్రవారం రోజు కామ్రేడ్ దొడ్డ నారాయణ రావు సంతాప సభ ఘనంగా నిర్వహించారు. సంతాప సభకు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఎల్లంల యాదగిరి మాట్లాడుతూ కామ్రేడ్ దొడ్డ నారాయణరావ్ గొప్ప త్యాగజీవి అని, ఆయన మరణం సిపిఐ పార్టీ కి మరియు వామపక్ష ఉద్యమానికి పేద ప్రజలకు తీరని లోటు అని అన్నారు. నారాయణ రావు స్వాతంత్ర పోరాట యోధులు , తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, పేద ప్రజల పక్షపాతి అని కొనియాడారు. పార్టీ ఇచ్చిన పోరాటాలు కాకుండా సామాజిక పోరాటాలు చేసిన గొప్ప పోరాట యోధుడని అన్నారు. నారాయణరావు చిలుకూరు గ్రామపంచాయతీకి 25 సంవత్సరాలు సర్పంచిగా, ఎంపీపీగా,సింగిల్ విండో చైర్మన్ గా, ప్రజా ప్రతినిధిగా ఎన్నికై ప్రజలకు సేవ చేశారు. దొడ్డ నారాయణరావు భౌతికంగా మన మధ్య లేకపోయినా వారి ఆశయాలను కొనసాగిస్తామని అన్నారు. ఇదే వారికి ఇచ్చే ఘనమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఎస్ డి ఫయాజ్ మియా, రైతు సంఘం జిల్లా సహాయక కార్యదర్శి తిపిరాల శ్రీకాంత్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎండి ఇక్బాల్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు జంపాల మల్లయ్య, ఏఐవైఎఫ్ మండల కన్వీనర్ ఇస్లావత్ మనోజ్ కుమార్, సుంచు సత్తయ్య, కందుకూరి రవి, జంపాల శీను, రావుల పురుషోత్తం, తన్నీరు శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# జులై 23న విద్యాసంస్థల బంద్ జయప్రదం చేయండి

- వామపక్ష విద్యార్థి సంఘాల పిలుపు
- విద్యారంగ సమస్యలు పరిష్కరించకుంటే ప్రజా ప్రతినిధుల ఇండ్లు ముట్టడిస్తాం
- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పట్ల మధు, పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి దేవేందర్



**మహబూబాబాద్, విశాలభారతి:**
వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మహబూబాబాద్ జిల్లా సిపిఎం పార్టీ కార్యాలయంలో వాపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పిలుపునివ్వడం జరిగింది. ఈ సందర్భంగా వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పట్ల మధు. పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్. లు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగాన్ని విస్మరిస్తుందని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్న కనీస మౌలిక సదుపాయాలు కరువయ్యాయని, సమస్యల వలయంలో సంక్షేమ హాస్టల్లో కొట్టుమిట్టాడుతున్నాయని వర్షాకాలంలో వర్షం కురిస్తే చాలావరకు హాస్టల్ భవనాలు, పాఠశాల భవనాలు నాని కూలిపోయే ప్రమాదం ఉందని వాటిని వెంటనే కూల్చివేసి నూతన భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. 8000 కోట్ల పైచిలుకు ఫీజు రీయింబర్స్మెంట్ , స్కాలర్షిప్ పెండింగ్లో ఉండడంవల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే వాటిని విడుదల చేయాలని, ఖాళీగా ఉన్న టీచర్, ఎంఈఓ, డిఇఓ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యార్థులకు ఉచిత బస్సు పాసులంది ఇవ్వాలని, విద్యార్థులకు పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ కాస్మోటిక్స్ చార్జీలను పెంచాలని, రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలను కట్టడి చేయాలని అన్నారు. పటిష్టమైన ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని అనుమతి లేని ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు, కళాశాలలను సీజ్ చేయాలని, అదేవిధంగా ప్రైవేట్ విద్యాసంస్థలలో షూ, టై, బెల్ట్, పాఠ్యపుస్తకాల దందా పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జూలై 23 నాడు జరిగే విద్యాసంస్థల బందును జయప్రదం చేయాలని మహబూబాబాద్ జిల్లా సిపిఎం పార్టీ కార్యాలయంలో వాపక్ష విద్యార్థి సంఘాల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ బందును జయప్రదం చేయువలసిందిగా తల్లిదండ్రులు, కవులు, కళాకారులు, విద్యార్థులు, జయప్రదం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు జ్యోతిబాస్, పిడిఎస్యు జిల్లా నాయకులు ప్రేమ్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు రాకేష్, పిడిఎస్యు నాయకులు బాలు తదితరులు పాల్గొన్నారు.



# దంచికొట్టిన వర్షం

### దారులన్ని జలమయం

**రాజేంద్రనగర్, విశాలభారతి:**
వర్షం దంచి కొట్టడంతో జనం తీవ్ర ఇబ్బందికి గురయ్యారు. శుక్రవారం సాయంత్రం నుంచి రాజేంద్రనగర్ నియోజకవర్గంలో భారీ వర్షం కురిసింది. రాజేంద్రనగర్, అత్తాపూర్, బండ్లగూడ, నార్సింగి, మణికొండ మున్సిపాలిటీల్లో భారీగా పడింది. రహదారులు జలమయంగా మారాయి. ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఒయాసిస్ పక్క లేన్, లోనెట్టా విల్లాస్ కు వెళ్లే దారి భారీ వర్షానికి అధ్వానంగా మారింది. ఆయ మున్సిపాలిటీల సిబ్బంది ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకున్నారు. శంషాబాద్ మండల పరిధిలోని వివిధ గ్రామాల్లోనూ భారీ వర్షం కురిసింది.



## ఉచిత మెగా వైద్య శిభిరంలో పాల్గొన్న కళ్లెం

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**
హయత్ నగర్ డివిజన్లోని రాఘవేంద్ర కాలనీ సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు రాఘవేంద్ర కాలనీ కమ్యూనిటీ హాల్ వద్ద ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరంలో హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పాల్గొని, వైద్య శిబిరాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...సామాజిక న్యాయం సాధికారత మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వ ఆధ్వర్యంలో గల అలీయావర్ జంగ్ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ స్పీచ్, హియరింగ్ డిజేబిలిటీస్, సికింద్రాబాద్, భారతీయ కృత్రిమ అవయవాల తయారీ సంస్థ, ప్రాంతీయ కార్యాలయం, సికింద్రాబాద్ వారు ఈ యొక్క వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు,వినికిడి సమస్యలు, కీళ్ళ నొప్పులు, వెన్ను నొప్పి సమస్యలకు పరీక్షలు నిర్వహించి, ఉచితంగా చక్రాల కుర్చీలు, వినికిడి యంత్రాలు, నెక్ బెల్టులు, నడుము బెల్టులు, నీ క్యాప్స్, చేతికర్రలు ఉచితంగా ఇవ్వనున్నారని కార్పొరేటర్ తెలిపారు.ఈ యొక్క అవకాశాన్ని కాలనీవాసులందరు సద్వినియోగం చేసుకోవాలని కార్పొరేటర్ తెలపడం జరిగింది. ఈ కార్యక్రమం బీజేపీ నాయకులు, రాఘవేంద్ర కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, సీనియర్ సిటిజన్ సభ్యులు ,కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు టై, బెల్ట్, నోట్ పుస్తకాల పంపిణీ

**దేవరుప్పుల, విశాలభారతి:**
మండలం నీర్మల గ్రామంలోని హరిజన కాలనీ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న శివగారి కిరణ్ కుమార్ – రంగు రజనీ దంపతుల కుమార్తె శ్రేష్ట ప్రవస్థి జన్మదినం సందర్భంగా పాఠశాల విద్యార్థులకు అందరికీ టై బెల్టు ఐడి కార్డులు పంపిణీ చేశారు.
అదేవిధంగా లైన్స్ క్లబ్ ఆఫ్ లింగాల ఘన్పూర్ మరియు లైన్స్ క్లబ్ ఆఫ్ జనగామ డైమండ్ వారు పాఠశాల విద్యార్థులకు మరియు అంగన్వాడీ పిల్లలకు దాదాపుగా మూడు వేలు విలువ చేసే ఉచిత నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివగారి కిరణ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో లైన్స్ క్లబ్ ప్రతినిధులు శివరామకృష్ణ, వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మా సంస్థ తరఫున భవిష్యత్తులో పాఠశాల విద్యార్థులకు మరిన్ని సేవా కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు.ఈ అవకాశం ఇచ్చిన ప్రధానోపాధ్యాయులు కిరణ్ కుమార్ గారికి కృతజ్ఞతలు తెలిపారు.సమావేశాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిరణ్ కుమార్ మాట్లాడుతూ మా కుమార్తె శ్రేష్ట ప్రవస్థి జన్మదినం సందర్భంగా మా కుమార్తె ను ఆశీర్వ దించిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాల తెలిపారు.



## ప్రత్యేక పూజాలో పాల్గొన్న తెల్ల హరికృష్ణ

**కూకట్ పల్లి, విశాలభారతి:**
ఆషాడమాసం బోనాల పండుగను పురస్కరించుకుని కూకట్ పల్లి,సంగీత్ నగర్,కొమ్మన్ గడ్డ లోని నల్ల పోచమ్మ తల్లి దేవాలయంలో బోనాల జాతర సందర్భంగా కొమ్ము బాబు,కూతురు సురేష్ ఆహ్వానం మేరకు తెలంగాణ రాష్ట్ర బీసీ నాయకులు జర్నలిస్టు తెల్ల హరికృష్ణ ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తొట్టెల ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు తెల్ల హరికృష్ణ ను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ అమ్మవారి దీవెనలు అందరిపై ఉండాలని రాష్ట్ర ప్రజలంతా సుఖశాంతులతో సశశ్యామలంగా వర్ధిల్లాలి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో విష్ణువర్ధన్, చింతపట్ల శ్రీనివాసరావు,జీ.శంకర్ నాయుడు, సి.హెచ్.రవి,కే.సత్యనారాయణ,ఎన్.రాజు, రామకృష్ణ ,కే.రాజు,కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No - APTEL/2010/32877.